శుక్రవారం
17-01-2025

# ముందడుగు
దినపత్రిక

సంపుటి: 1, సంచిక: 548 పేజీలు: 4 | ₹6
EPAPER.MUNDADUGU.COM
SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయోచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..
Mundadugu whatsapp:
9491114616
email: mundadugu111@gmail.com

### కేటీఆర్‌ను 7గంటలపాటు
# ప్రశ్నించిన ఈడీ

- నిధుల బదిలీపై ఈడీ ఆరా తీసినట్లు సమాచారం
- ఈడీ ఆఫీసుకు పెద్దసంఖ్యలో భారాస నేతలు

ముందడుగు హైదరాబాద్

తెలంగాణ ఫార్ములా-ఈ రేస్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) విచారణ ముగిసింది. దాదాపు 7 గంటల పాటు అధికారులు కేటీఆర్‌ను ప్రశ్నించారు. హెచ్‌ఎండీఏ ఖాతా నుంచి విదేశీ సంస్థకు నిధుల బదిలీపై ఈడీ అధికారులు ఆరా తీసినట్లు సమాచారం. విదేశీ సంస్థకు రూ.45.7 కోట్ల బదిలీ వ్యవహారంపై ప్రధానంగా ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఈ కేసులో ఇప్పటికే అర్వింద్‌కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఈడీ అధికారులు విచారించారు. ఫార్ములా-ఈరేస్‌లో నిబంధనల ఉల్లంఘనపై ఏసీబీ దర్యాప్తు చేస్తుండగా.. ఇందులో ఆర్బీఐ అనుమతి లేకుండా విదేశీ సంస్థకు నిధుల చెల్లింపుపై ఈడీ మరో కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.



**ఈడీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత**

కేటీఆర్ విచారణ నేపథ్యంలో ఈడీ కార్యాలయానికి పెద్దసంఖ్యలో భారాస కార్యకర్తలు చేరుకున్నారు. వారిని పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట చోటుచేసుకుంది. సుమారు 200 మంది పోలీసులు అక్కడ మోహరించారు. బాష్పవాయువు, వాటర్‌కెనాన్ల వాహనాలను పోలీసులు తెప్పించారు.

### 100 ఏళ్లుగా
## ప్రతి కుంభమేళాకు హాజరు

- ప్రతి కుంభమేళాకు హాజరు
- పద్మశ్రీ గ్రహీత, యోగా సాధకులు స్వామి శివానంద




### బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై
## దుండగుడి దాడి..
లీలావతి దవాఖానలో చికిత్స




### పెన్ పేపర్ మోడ్‌లోనే
## నీట్ యూజీ-2025 పరీక్ష




### ఢిల్లీ సీఎంపై
## బిజెపి తీవ్ర విమర్శలు

- మద్యం పాలసీకి మొగ్గు చూపుతున్నారని ఆరోపణ
- ఆతిశీ వ్యాఖ్యలపై మండిపడుతున్న కాషాయ పార్టీ




### తప్పు చేయలేదు..
## చేయబోను

- లై డిటెక్టర్ పరీక్షకు నేను సిద్ధం..
- రేవంత్‌రెడ్డి సిద్ధమా అని ప్రశ్నించిన కేటీఆర్
- న్యాయమే గెలుస్తుందని కేటీఆర్ వ్యాఖ్యలు




### ఛత్తీస్‌గఢ్ బీజాపూర్లో
## ఎదురుకాల్పులు

- 12 మంది మావోయిస్టులు మృతి
- ఐఈడీ పేలి ఇద్దరు జవాన్లకు గాయాలు



ముందడుగు
శుక్రవారం
17-01-2025
హైదరాబాద్

## ఛత్తీస్‌గఢ్ బీజాపూర్లో
# ఎదురుకాల్పులు

ముందడుగు ఛత్తీస్‌గఢ్



తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని బీజాపూర్ జిల్లాలో గురువారం మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. జిల్లాలోని దక్షిణ బస్తర్ అడవుల్లో పెద్ద ఎత్తున మావోయిస్టులు సంచరిస్తున్నారనే సమాచారంతో బీజాపూర్, సుక్మా, దంతెవాడ జిల్లాల డీఆర్‌జీ (డిస్ట్రిక్ట్ రిజర్వ్‌డ్ గార్డ్), కోబ్రా (కమాండో బెటాలియన్ ఫర్ రెసల్యూట్ యాక్షన్) 204, 205, 206, 208, 210తో పాటు సీఆర్‌పీఎఫ్ 229 బెటాలియన్లు సంయుక్తంగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి.ఈ క్రమంలో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 12 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతోన్న నేపథ్యంలో పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని బస్తర్ ఐజీ సుందర్ రాజ్ తెలిపారు.

### ఐఈడీ పేలి ఇద్దరు జవాన్లకు గాయాలు!

బీజాపూర్ జిల్లాలో భాసగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని పుత్కేలు అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేస్తున్న క్రమంలో మావోయిస్టులు అమర్చిన ఐఈడీ పేలి ఇద్దరు జవాన్లు గాయపడినట్లు సమాచారం. వీరిని మెరుగైన వైద్యం కోసం రాయపూర్ ఆస్పత్రికి తరలించినట్లు తెలుస్తోంది.

## 100 ఏళ్లుగా
# ప్రతి కుంభమేళాకు హాజరు

ముందడుగు ఉత్తరప్రదేశ్

ఉత్తరప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో కొనసాగుతున్న మహా కుంభమేళాకు కోట్లాది మంది భక్తులు క్యూ కడుతున్నారు. మూడు రోజుల్లోనే ఆరు కోట్ల మంది హాజరైనట్లు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో మహాకుంభ నగర్‌కు చేరుకున్న పద్మశ్రీ గ్రహీత, ప్రముఖ యోగా సాధకులు స్వామి శివానంద క్యాంపు వద్ద భక్తులు క్యూ కడుతున్నారు. దాదాపు 129 ఏళ్ల వయసు (ఆధార్ ఆధారంగా) ఉన్న ఆయన.. గడిచిన 100 ఏళ్లుగా ప్రతి కుంభమేళాకు హాజరవుతున్నారని ఆయన శిష్యులు చెబుతున్నారు.

ప్రయాగ్‌రాజ్‌కు వచ్చిన స్వామి శివానంద.. సెక్టార్ 16లో క్యాంపు ఏర్పాటు చేశారు. క్యాంపు బయట అతికించిన ఆధార్ కార్డు పోస్టర్‌పై ఆయన జన్మదినం ఆగస్టు 8, 1896గా పేర్కొన్నారు. ఉదయాన్నే ధ్యానం చేస్తుండగా.. ఆయన దర్శనం కోసం క్యాంపు బయట భక్తులు క్యూ కట్టారు. బెంగళూరు నుంచి వచ్చిన ఓ శిష్యుడు శివానంద గురించి మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యాడు.

## తప్పు చేయలేదు..
# చేయబోను

ముందడుగు జాతీయం

ఈడీ అధికారులు కూడా ఏసీబీ అధికారులు అడిగిన ప్రశ్నలనే తిప్పితిప్పి అడిగారని మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. దాదాపు 7గంటల పాటు ఈడీ విచారణ అనంతరం కార్యాలయం నుంచి బయటకు వచ్చిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. లై డిటెక్టర్ పరీక్షకు నేను సిద్ధం.. రేవంత్‌రెడ్డి సిద్ధమా అని ప్రశ్నించారు. కోర్టులు, జడ్జిలపై నమ్మకం ఉందని, న్యాయమే గెలుస్తుందని వ్యాఖ్యానించారు. తప్పు చేయలేదు.. చేయబోను. తప్పు చేశానని నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధం అని కేటీఆర్ తెలిపారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే నాపై తప్పుడు కేసులు పెట్టారు. దర్యాప్తు సంస్థలు, విచారణ అధికారులపై ఉన్న గౌరవంతో ఏ తప్పు చేయకపోయినా ఏసీబీ, ఈడీ విచారణకు హాజరయ్యా. రెండు సంస్థలు కూడా ఒకే రకమైన ప్రశ్నలు తిప్పి తిప్పి అడిగారు. అన్నింటికీ సమాధానమిచ్చా. ఎన్నిసార్లు పిలిచినా విచారణకు వస్తా.. ఎన్ని ప్రశ్నలు వేసినా సమాధానాలు చెబుతా. భారత రాజ్యాంగం, న్యాయ వ్యవస్థను గౌరవిస్తా. విచారణకు పూర్తిగా సహకరిస్తా.

## ఢిల్లీ సీఎంపై
# బిజెపి తీవ్ర విమర్శలు

ముందడుగు ఢిల్లీ

ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీపై భాజపా తీవ్ర విమర్శలు గుప్పించింది. దేశ రాజధానిలో మళ్లీ మద్యం పాలసీని అమలు చేసేందుకు ఆమె మొగ్గు చూపుతున్నారంటూ ఆరోపించింది. మద్యం మాఫియా ప్రయోజనాల గురించి సీఎం ఆలోచిస్తున్నారంటూ వ్యాఖ్యానించింది.

ఇటీవల ఓ జాతీయ మీడియా సంస్థకు ఆతిశీ ఇచ్చిన ఇంటర్వ్యూలో మద్యం పాలసీపై అడిగిన ప్రశ్నకు ఆమె స్పందించారు. అనేక రాష్ట్రాలు అవలంబించిన ఈ విధానం ద్వారా గణనీయంగా ఆదాయం పెరిగిందని ఆమె వ్యాఖ్యానించారు. ఆతిశీ వ్యాఖ్యలపై కాషాయ పార్టీ మండిపడుతోంది. దేశ రాజకీయ చరిత్రలో ఇది చీకటి అధ్యాయంగా మిగిలిపోతుందని విమర్శించింది.లిక్కర్ మాఫియా ప్రయోజనాల కోసం ఆప్ ఆలోచిస్తోంది. రాజకీయా చరిత్రలో ఇదో చీకటి అధ్యాయం. సీఎం ఇలా మాట్లాడడం ఆమోదయోగ్యం కాదు. ఆమె వ్యాఖ్యలు ఎంతో బాధాకరం. ఇప్పటికే లిక్కర్ స్కామ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో జైలుకు వెళ్లిన మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, ఆప్ సీనియర్ నేతలు మనీశ్ సిసోదియా ఇతర నాయకులు.. ఎన్నికల్లో విజయం సాధిస్తే మళ్లీ దీన్ని అమలు చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది" అని భాజపా నేత రవి శంకర్ ప్రసాద్ ఆరోపించారు.

ముందడుగు
శుక్రవారం 17-01-2025 హైదరాబాద్

### బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై

# దుండగుడి దాడి..



ముందడుగు ముంబై..

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై గుర్తుతెలియని వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. గురువారం తెల్లవారుజామున ముంబైలోని ఆయన నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో సైఫ్‌పై దాడి చేశాడు. దీంతో ఆయన ఒంటిపై ఆరుచోట్ల గాయాలయ్యాయి. దీంతో కుటుంబ సభ్యులు ఆయనను హుటాహుటిన లీలావతి దవాఖానకు తరలించారు.

సైఫ్ అలీఖాన్‌కు రెండు చోట్ల లోతుగా గాయలయ్యాయి. వెన్నెముక పక్కన కూడా కత్తి పోట్లు ఉన్నాయని పోలీసులు తెలిపారు. తెల్లవారుజామున 2 గంటల సమయంలో దుండగుడు దొంగతనానికి యత్నించాడని, ఈ క్రమంలోనే సైఫ్‌పై దాడి జరిగినట్లు వెల్లడించారు. 3.30 గంటలకు ఆయనను దవాఖానకు తరలించారని చెప్పారు. ప్రస్తుతం వైద్యులు ఆయనకు సర్జరీ చేస్తున్నారు. శస్త్ర చికిత్స తర్వాతే సైఫ్ ఆరోగ్య పరిస్థితిపై స్పష్టత రానుంది. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన ముంబై క్రైమ్‌బ్రాంచ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. పరారైన దొంగ కోసం గాలిస్తున్నారు.

### పెన్ పేపర్ మోడ్‌లోనే

## నీట్ యూజీ-2025 పరీక్ష

ముందడుగు న్యూఢిల్లీ

ఎంబీబీఎస్ సహా యూజీ-వైద్య విద్యాకోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించే నీట్‌పై జాతీయ పరీక్షా సంస్థ (ఎన్టీఏ) సంచలన ప్రకటన చేసింది. సింగిల్ డే సింగిల్ షిఫ్ట్‌లో పెన్- పేపర్ మోడ్ (ఓఎంఆర్ బేస్డ్)లో నీట్ పరీక్ష నిర్వహిస్తామని తెలిపింది. నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) ఖరారు చేసిన మార్గదర్శకాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నది.

ఎంబీబీఎస్‌తోపాటు బీఏఎంఎస్, బీయూఎంఎస్, బీఎస్ఎంఎస్ కోర్సులకు యూనిఫామ్ నీట్ (యూజీ) పరీక్ష నిర్వహిస్తామని ఎన్టీఏ తెలిపింది. నీట్ (యూజీ) ఫలితాల ఆధారంగా నేషనల్ కమిషన్ ఫర్ హోమియోపతి కింద బీహెచ్ఎంఎస్ కోర్సు అడ్మిషన్లు నిర్వహిస్తారు. దీంతోపాటు ఆర్మ్‌డ్ మెడికల్ సర్వీస్ హాస్పిటల్స్‌లో బీఎస్సీ నర్సింగ్ కోర్సు అడ్మిషన్లకు నీట్ (యూజీ) క్వాలిఫై కావాల్సి ఉంటుంది. నాలుగేండ్ల బీఎస్సీ నర్సింగ్ కోర్సుకు కూడా నీట్ (యూజీ) కోర్సులో అర్హత సాధించాల్సి ఉంటుందని ఎన్టీఏ తెలిపింది.

## మహారాష్ట్రలో ఘోర ప్రమాదం..

### యాదాద్రి జిల్లా వాసులు నలుగురు మృతి



ముందడుగు మహారాష్ట్ర..

మహారాష్ట్రలోని ఔరంగాబాద్ వద్ద గురువారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. యాత్రికులతో వెళ్తున్న తుఫాన్ వాహనం.. అదుపు తప్పి ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే నలుగురు ప్రాణాలు కోల్పోయారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. మరో 10 మంది తీవ్రంగా గాయపడడంతో, వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. బాధితులంతా యాదాద్రి భువనగిరి జిల్లాలోని కొండగడప గ్రామానికి చెందిన వారు. షిరిడి దైవ దర్శనానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. ఇక నలుగురు మృతులు ఒకే కుటుంబానికి చెందిన వారని పోలీసుల విచారణలో తేలింది. మృతుల నివాసాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

### ఏపీలో పీ3 విధానం

# గేమ్ ఛేంజర్ లాంటిది

- ఏపీ సీఎం చంద్రబాబు

ముందడుగు అమరావతి

రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండేందుకు ప్రత్యేక విజన్‌ను తీసుకొస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడించారు. పీ3 విధానం గేమ్ ఛేంజర్ కానున్నదని పేర్కొన్నారు. విజయవాడలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సమాజంలో ఆర్థిక అసమానతలను తొలగించడమే తమ లక్ష్యమని అన్నారు.

వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఫ్యామిలీ (పీ3) విధానంతో ముందుకెళుతున్నామని తెలిపారు. సంపద సృష్టించాలంటే అభివృద్ధి జరగాలి. అభివృద్ధి వల్ల సంపద వస్తుంది. సంపద వల్ల ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని పదేపదే చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఆదాయం పెరిగితే పేదవారిని పైకి తీసుకురావచ్చని వివరించారు. ఆదాయం పెరిగితే పథకాల ద్వారా పేదరికం నిర్మూలించవచ్చని ఆయన అన్నారు.

వచ్చిన 7 నెలల్లోనే స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంటరీ 2047ను పది సూత్రాలతో మళ్లీ విజన్‌ను తీసుకొచ్చామని వివరించారు. దీనికి దేశంలో ఎక్కడా లేని విధంగా 16 లక్షల మంది తిలకించారని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో ఐటీని తీసుకొచ్చినప్పుడు తిండిపెడ్తుందా అని ఎగతాళి చేశారని, ప్రస్తుతం ఐటీ సెక్టర్ అత్యున్నత స్థాయిలో ఉందని అన్నారు. ఐటీ లేనిదే ప్రపంచ లేదని తెలిపారు. హైదరాబాద్ నగరం ఐటీగా అభివృద్ధి చేయడంతో ప్రభుత్వానికి ఆదాయం ఐటీ నుంచే అధికంగా వస్తుందన్నారు.గత వైసీపీ ప్రభుత్వం అమరావతిని , పోలవరాన్ని భ్రష్టు పట్టించిందని ఆరోపించారు. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారడం తన లక్ష్యమని, 42వేల డాలర్ల తలసరి ఆదాయం లక్ష్యమని వెల్లడించారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల వల్ల రాబోయే ఐదేండ్లకు రూ. 1,20,056 కోట్ల ఆదాయం వస్తుందని దీమాను వ్యక్తం చేశారు.



ముందడుగు
శుక్రవారం
17-01-2025
హైదరాబాద్

## లోకేష్ కనగరాజ్‌తో ఆమీర్ ఖాన్ మూవీ.?



బాలీవుడ్ ఖాన్‌లంతా మళ్లీ సౌత్ బాట పడుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే షారుఖ్ ఖాన్ అట్లీతో కలిసి జవాన్‌తో బ్లాక్ బస్టర్ అందుకోగా.. కండలవీరుడు సల్మాన్ ఖాన్ మురుగుదాస్‌తో కలిసి సికిందర్ అనే మూవీ చేస్తున్నాడు. అయితే ఈ లిస్ట్‌లోకి మరో ఖాన్ రాబోతున్నట్లు తెలుస్తుంది. బాలీవుడ్ మిస్టర్ ఫర్‌ఫెక్ట్ ఆమీర్ ఖాన్ మళ్లీ సౌత్ దర్శకుడితో చేయబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇంతకీ ఆ దర్శకుడు ఎవరో కాదు. ఖైదీ, విక్రమ్, మాస్టర్, లియో లాంటి బ్లాక్ బస్టర్‌లు అందుకున్న తమిళ స్టార్ దర్శకుడు లోకేష్ కనగరాజ్.ఆమీర్ ఖాన్ తన నెక్స్ట్ ప్రాజెక్ట్ లోకేష్ కనగరాజ్‌తో చేయబోతున్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్ట్ కన్‌ఫర్మ్ అయినట్లు తెలుస్తుంది. త్వరలోనే ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించిన అధికారిక ప్రకటనతో పాటు మిగతా వివరాలను చిత్రబృందం వెల్లడించనున్నట్లు సమాచారం. మరోవైపు ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్‌తో కలిసి డిస్నీ ప్లస్ హాట్ స్టార్ నిర్మించ బోతున్నట్లు తెలుస్తుంది. ఈ ప్రాజెక్ట్‌కి మాయావి అనే టైటిల్ అనుకుంటుండగా ఇందులో అమీర్ సూపర్ హీరో పాత్రలో నటించనున్నట్లు టాక్. ఈ చిత్రాన్ని 2027 క్రిస్మస్‌కి తీసుకురాబోతున్నారు.ఇక ఆమీర్ ఖాన్ ప్రస్తుతం తారే జమీన్ పర్ సినిమాకు సీక్వెల్‌గా వస్తున్నా సితారే జమీన్ పర్ అనే సినిమాలో నటిస్తుండగా.. లోకేష్ కనగరాజ్ రజినికాంత్‌తో కలిసి కూలీ అనే సినిమా షూటింగ్‌లో బిజీ ఉన్నాడు.

## ఆ రెండు హిట్ సినిమాలు నేను చేయాల్సింది



టాలీవుడ్ లో మంచి నటుడిగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకున్న సందీప్ కిషన్, ప్రస్తుతం వరుస సినిమాలతో తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. దాదాపు 15 ఏళ్లుగా ఈ ఇండస్ట్రీలో ఉన్న ఈ యంగ్ హీరో, నెగిటివ్ రోల్ నుంచి హీరోగా మారిన ప్రయాణంలో డిఫరెంట్ సినిమాలు ట్రై చేశాడు. అలాగే రెండు సూపర్ హిట్ సినిమాలు సందీప్ చేయాల్సి ఉండి, చివరికి అవి ఇతర హీరోలకు వెళ్లాయట. ఆ విషయాన్ని ఇటీవల తెలియజేశాడు. సందీప్ కిషన్ తన కెరీర్‌ను స్నేహగీతంతో ప్రారంభించినప్పటికీ, ప్రస్థానంలో నెగిటివ్ రోల్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ పాత్ర ఆయనకు మంచి గుర్తింపును తీసుకువచ్చింది. ఆ తరువాత వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ వంటి హిట్ చిత్రాలతో హీరోగా తన స్థానాన్ని స్థిరపర్చుకున్నారు. కానీ, ఈ విజయాల తర్వాత వచ్చిన చిత్రాలు తగినంత పేరు తెచ్చిపెట్టలేకపోయాయి. సరైన కథలను ఎంచుకోవడంలో కొన్నిసార్లు మేకింగ్ పొరపాటు వల్ల పెద్ద బ్రేక్ దక్కలేదు. తమిళ సినిమాల్లోనూ సందీప్ తన అదృష్టాన్ని పరీక్షించుకున్నాడు. రాయన్ సినిమాలో ధనుష్‌తో కలిసి నటించిన ఆయన, అక్కడ కూడా మంచి పేరు తెచ్చుకున్నారు. అయితే, తెలుగులో మాత్రం హీరోగా తన కేరీర్‌ను పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఊరుపేరు భైరవకోన వంటి చిత్రాలు మంచి టాక్ తెచ్చుకున్నప్పటికీ, సందీప్ ఆశించిన స్థాయి విజయాన్ని అందుకోలేకపోయారు. ప్రస్తుతం మజాకా అనే కొత్త సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఇటీవల ప్రమోషన్ లో సందీప్ కిషన్ మాట్లాడుతూ, తన కెరీర్‌లో ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. దర్శకుడు త్రినాద్ రావు నక్కినతో సినిమా చేయాలని ఎప్పటినుంచో అనుకుంటున్నానని, కానీ అది ఇప్పటికి సాధ్యమైందని చెప్పుకొచ్చారు. అదేవిధంగా, త్రినాద్ రావు దర్శకత్వంలో వచ్చిన నాని నేను లోకల్, రామ్ హలో గురు ప్రేమకోసమే చిత్రాలను తాను చేయాల్సిన అవకాశం వచ్చిందని, కానీ చివరికి అవి షిఫ్ట్ అయ్యాయని తెలిపారు. ఈ రెండు సినిమాలు బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన విషయం అందరికీ తెలిసిందే. ఈ చిత్రాలు ఆయన కెరీర్‌కు మంచి మలుపు ఇచ్చేవి కావచ్చని సందీప్ అభిప్రాయపడ్డారు.

కానీ, గతంలో కోల్పోయిన అవకాశాలు, ప్రస్తుతం లభించిన ఛాన్సులతో కచ్చితంగా నయం చేసుకుంటాననే నమ్మకంతో ఉన్నారు. మజాకా పై ఆశలు భారీగా ఉన్నాయని, ఈ చిత్రం తన కెరీర్‌లో కీలకమైనదిగా నిలుస్తుందని నమ్మకం వ్యక్తం చేశారు. లేటెస్ట్‌గా విడుదలైన మజాకా టీజర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది.

## వెన్నెల కిషోర్ నా వారసత్వాన్ని కొనసాగిస్తాడు



బ్రహ్మానందం, ఆయన తనయుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'బ్రహ్మా ఆనందం'(%దీతీుఫ్ప్ఝు'ాఆఖుఅఝుఎ%). వెన్నెల కిషోర్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఆర్‌వీఎస్ నిఖిల్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాహుల్ యాదవ్ నక్కా నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది ఈ చిత్రం.

నేడు ఈ సినిమా నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. అయితే ఈ టీజర్ వేడుకలో బ్రహ్మి మాట్లాడుతూ.. ఈ మధ్య మొహం చూడగానే నవ్వు తెప్పించే వారిలో వెన్నెల కిషోర్ ఉన్నాడు. వెన్నెల కిషోర్ తెరపై కనిపిస్తే చాలు ఆటోమేటిక్‌గా నవ్వు వస్తుంది. నా వారసత్వాన్ని కొనసాగించే వారిలలో వెన్నెల కిషోర్ ఒక్కడు. అంతా సరదాగా నటిస్తాడు కిషోర్ అంటూ బ్రహ్మి చెప్పుకోచ్చాడు.

## 'బ్రహ్మా ఆనందం' టీజర్ రిలీజ్

టాలీవుడ్ కామెడీ కింగ్ బ్రహ్మానందం, ఆయన తనయుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'బ్రహ్మా ఆనందం' వెన్నెల కిషోర్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ సినిమా ద్వారా ఆర్‌వీఎస్ నిఖిల్ దర్శకుడిగా పరిచయం అవుతుండగా.. మసూద లాంటి బ్లాక్ బస్టర్ అందుకున్న స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాహుల్ యాదవ్ నక్కా నిర్మిస్తున్నారు. ఇటీవలే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలోనే మూవీ నుంచి టీజర్‌ను పంచుకున్నారు మేకర్స్.ఈ టీజర్ చూస్తే.. రాజా గౌతమ్, బ్రహ్మానందం తాత మనవడిగా కనిపించబోతున్నట్లు అర్థమవుతుంది.



దరిద్రంను పర్స్‌లో పెట్టుకుని బ్రతుకుతున్న రాజా గౌతమ్‌కి అతడి లైఫ్‌లో తాతా వచ్చిన అనంతరం జరిగిన కథేంటి అనేది ఈ సినిమా స్టోరీ అని తెలుస్తుంది. ఫుల్ హిలేరియస్‌గా ఉన్న ఈ టీజర్ ప్రస్తుతం ఆకట్టుకుంటుంది.